మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

తంగడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల రూరల్, ఏప్రిల్ 1 : ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతికలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం రాత్రి చేవెళ్ల మండల పరిధిలోని తంగడిపల్లి గ్రామంలో ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమని, సర్వమతాలను గౌరవిస్తూ ఇఫ్తార్ విందులకు అందరిని ఆహ్వానించడం అభినందించాల్సిన విషయమని గుర్తు చేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలి

ఆమనగల్లు : ఆకుతోటపల్లిలో కంఠ మహేశ్వరస్వామి విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు

ఆమనగల్లు, ఏప్రిల్ 1 : ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆకుతోటపల్లి గ్రామంలో సోమవారం సూరమాంబ సాహిత కంఠమేశ్వరస్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకలు , పూర్ణహుతి, శాంతి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, సినీనటుడు నరేశ్, డీసీపీ శ్రీనివాస్ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ వెంకటేశ్, జడ్పీటీసీ దశరథ్‌నాయక్, టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, కండె హరిప్రసాద్, నాయకులు లాలయ్యగౌడ్, జగన్ గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, నిట్ట నారాయణ పాల్గొన్నారు.

వైభవంగా తుల్జాభవాని విగ్రహ ప్రతిష్ఠాపన

కడ్తాల్ : మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో నూతనంగా నిర్మించిన తుల్జాభవానిమాత ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపనను వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం వివిధ పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కమ్లీ మోత్యానాయక్, జడ్పీటీసీలు జర్పుల దశరథ్‌నాయక్, ఉప్పల వెంకటేశ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, తులసీ రాంనాయక్, నర్సింహ, బీచ్చానాయక్, భీక్యానాయక్, హన్మానాయక్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

షాబాద్, ఏప్రిల్ 1: శంకర్‌పల్లి మండలంలోని జన్వాడలో అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. గ్రామంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ జేసీబీలతో అక్రమ నిర్మాణాలను కూల్చివేయించారు. పలువురు గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారు. వీరికి గతంలో పంచాయతీ కార్యదర్శి నోటీసులు సైతం జారీ చేశారు. నోటీసులకు ఎలాంటి సమాధానం ఇవ్వకపోగా, యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో టీఎల్‌పీవో సతీశ్, ఎంపీవో గీత ఆదేశానుసారం అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ నిర్మాణాలపై ఎవరైనా తమకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు.

నీళ్లకు ఇబ్బంది లేకుండా హెల్ప్‌లైన్ ఏర్పాటు

షాద్‌నగర్‌టౌన్, ఏప్రిల్ 01: వేసవికాలం దృష్ట్యా మున్సిపాలిటీలో నీళ్ల ఇబ్బంది లేకుండా మున్సిపాలిటీలో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలోని 28 వార్డుల్లో ఎక్కడ నీటి సమస్య తలెత్తినా వెంటనే హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చన్నారు. హెల్ప్‌లైన్‌కు సంబంధించిన మున్సిపల్ కమిషనర్ చీమా వెంకన్న 8790902474, మున్సిపల్ ఇంజనీర్ రాయుడు 6300495394, వాటర్ సప్లయ్ ఇన్‌చార్జి ఖాజా ఇలియాస్ మొయినొద్దీన్ 7780770958, లైన్‌మెన్ బాబా షర్ఫోద్దీన్ 8977222075 నంబర్లను సంప్రదించాలన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతి

షాబాద్, ఏప్రిల్ 1: గుర్తు తెలియని మహిళ మృతిచెందిన సంఘటన శంకర్‌పల్లి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...శంకర్‌పల్లి మండలంలోని రామంతపురం గేట్ దగ్గర రోడ్డు పక్కన 50 నుంచి 55 సంవత్సరాల వయస్సుగల గుర్తు తెలియని మహిళ శవం పడి ఉన్నది. మహిళ ఒంటి మీద ఆరెంజ్, క్రీం కలర్ చీర, బ్లూ కలర్ జాకెట్ ఉంది. ఈ మహిళ ఆహారం సరిగ్గా దొరకకపోవడం వల్లగాని, ఆరోగ్యం క్షీణించడం వల్ల గాని, ఎండ తీవ్రత వల్ల వడదెబ్బ కొట్టడం వల్ల గాని చనిపోయి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. రామంతపురం గేట్ దగ్గర టిఫిన్ సెంటర్ నడుపుకొనే గౌండ్ల పాండు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఆమనగల్లు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప

షాద్‌నగర్‌టౌన్, ఏప్రిల్ 1: షాద్‌నగర్ బార్ అసోసియేషన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు రాజశేఖర్‌రాజు అన్నారు. షాద్‌నగర్ కోర్టు ఆవరణలో నూతన బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా రాజశేఖర్‌రాజు, ఉపాధ్యక్షులుగా టీ. శ్రీనివాస్‌యాదవ్, విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్, జాయింట్ సెక్రెటరీలుగా మధుసూదన్‌రావు, నరేంద్రనాథ్, ట్రెజరర్‌గా రాఘవేంద్రచారి, మహిళా అధ్యక్షురాలిగా జయమ్మ, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా శంకర్, శివకుమార్ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో శంకరయ్య, రాజగోపాల్, కరీంఖాన్, జగన్‌మోహన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, వేణుగోపాల్‌రావు, రామస్వామి, శంకర్, నర్సిహులు, మోహన్‌రావు, శ్రీనివాసమూర్తి, మనోహర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, చంద్రయ్య, కృష్ణకిశోర్, రఘునాథ్‌శర్మ, సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ సభ్యులకు సన్మానం

ఆమనగల్లు : ఇటీవల ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మల్లెపల్లి జగన్, ఉపాధ్యక్షుడిగా సుధాకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా దుడ్డు ఆంజనేయులు యాదవ్, జాయింట్ సెక్రటరీగా ఎర్పుల రామకృష్ణ, లైబ్రరీ సెక్రటరీగా ఎర్రవోలు శేఖర్, కోశాధికారిగా బదరిపల్లి మధు ఎన్నికయ్యారు. కార్యవర్గాన్ని సోమవారం జూనియర్ సివిల్ జడ్జి కాటం స్వరూప కోర్టు ప్రాంగణంలో సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు లక్ష్మణ శర్మ, మల్లేశ్ గౌడ్, జానకిరాములు, యాదిలాల్, విజయ్‌కుమార్, కొప్పు కృష్ణ, దేవేందర్, గణేశ్, బిక్యానాయక్, మురళీకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆమనగల్లు పీఏసీఎస్ సీఈవో దేవేందర్

ఆమనగల్లు, ఏప్రిల్ 1 : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వడ్లను అమ్మి మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ సీఈవో గోరటి దేవేందర్ అన్నారు. ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి రకం ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ.2203 , బి గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ 2183 ధరను ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

పన్ను చెల్లించి 5 శాతం మినహాయింపు పొందండి

పెద్దఅంబర్‌పేట, ఏప్రిల్ 1: మున్సిపల్ ప్రజలు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులను చెల్లించి.. పన్ను మినహాయింపును పొందాలని కమిషనర్ రవీందర్‌రెడ్డి సోమవారం కోరారు. ఈ నెల 30వ తేదీలోగా ఇంటి పన్నులను చెల్లించే పట్టణ గృహ, వ్యాపార, వాణిజ్య యజమానులకు పన్నులో 5 శాతం మినహాయింపు ఇస్తూ ప్రభుత్వం అవకాశం కల్పించిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బిల్ కలెక్టర్లను సంప్రదించాలని, మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్లలోనూ పన్ను చెల్లించి రసీదు పొందాలని కోరారు.

నీటి సమస్యలా.. ఫిర్యాదు చేయండి

పెద్దఅంబర్‌పేట, ఏప్రిల్ 1: ఎండలు మండిపోతున్న నేపథ్యంలో మున్సిపాలిటీలో మంచినీటి సరఫరా విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా దృష్టికి తీసుకురావాలని కమిషనర్ ఎస్ రవీందర్‌రెడ్డి అన్నారు. నిత్యం అందుబాటులో ఉంటామని, హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులతో పాటు తమకు ఫిర్యాదు చేయాలని మున్సిపాలిటీ ప్రజలను కోరారు. తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి అంతరాయం ఉన్నా, మరే ఇతర సమస్యలు తలెత్తినా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సమస్యలు ఉంటే ఈ కింది ఫోన్ నంబర్లలో సంప్రదించాలని కోరారు. భగవంతరావు, హెచ్‌ఎండబ్ల్యూఎస్ మేనేజర్ - 79950 10496, రవీంద్రనాథ్ వర్మ, హెచ్‌ఎండబ్ల్యూఎస్ డిప్యూటీ జనరల్ మేనేజర్, 99899 89580 సీ అశోక్‌కుమార్, మున్సిపల్ ఇంజినీర్ - 94408 68304, ఎస్ రవీందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ -90304 13639 నంబర్లకు ఫిర్యాదు చేయాలన్నారు.

కార్యకర్తలు కష్టపడి పని చేయాలి

ఇబ్రహీంపట్నంరూరల్, ఏప్రిల్ 1 : బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంతో ఉన్నత ఆశయంతో ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ క్యామ మల్లేశ్‌కు అవకాశం కల్పించినందును గెలిపించి బహుమతిగా ఇవ్వాలన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

మంచాల, ఏప్రిల్ 1 : ఆరుట్ల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి సోమవారం ఎస్ఐ రవి నాయక్, ఎంపీటీసీలు చీరాల రమేశ్, కావలి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొంగరవిష్ణు వర్ధన్‌రెడ్డి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి ఆరుట్ల థండర్ జట్టుకు రూ.30 వేలు, రెండవ బహుమతి లెజెండ్ జట్టుకు రూ.20 వేలు, మూడవ బహుమతి పవర్‌హిట్టర్ జట్టుకు రూ.15 వేలు, నాలుగొవ బహుమతి ఆరుట్ల టైటాన్స్ జట్టుకు రూ.10 వేల నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జంగయ్యగౌడ్, నాయకులు సిఖిందర్‌రెడ్డి, కందాల శ్రీశైలం, మార సురేశ్, జానాపాషా, బుగ్గరాములు, భాస్కర్, గుడ్డిమల్ల చంద్రయ్య పాల్గొన్నారు.

పాస్టర్‌ల సంఘం నూతన కమిటీ ఏర్పాటు

మొయినాబాద్, ఏప్రిల్ 01 : పాస్టర్ల సంఘం మండల కమిటీని సోమవారం ఎల్ల దయిగాస్పల్ చర్చిలో ఎన్నుకున్నారు. పాస్టర్ల కమిటీ నిమోజకవర్గ అధ్యక్షుడు పి అబ్రహం, ఎలక్షన్ కమిషనర్ జి శామ్యూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా ఎంఎం శ్యాముల్, ఉపాధ్యక్షుడిగా ఎం డానియల్, కార్యదర్శిగా ఎం రవి జాన్, ఉపకార్యదర్శిగా మోసెస్, కోశాధికారిగా ఇసాక్ మల్లేశ్‌లను ఎన్నుకున్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు, పోలీసులు

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 1 : గ్రామాలు, కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని తమ భద్రతకు గ్యారంటీని పొందాలని ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి అన్నారు. శాంతి భద్రతల పరిరక్షించేందుకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో చేపట్టిన 'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో నేను సైతం -కమ్యూనిటీ సీసీ టీవీ కెమెరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటుతో ఇంటిని, కార్యాలయాన్ని, షాపులను, పని చేసే స్థలాన్ని లోపలి నుంచే కాకుండా బయట నుంచి కూడా భద్రపర్చుకోవాలన్నారు. సీసీ కెమెరాలతో మరింత నిఘా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బాటసింగారం రైతు సేవా సహకార సంఘం చైర్మన్ చూగూరి భరత్‌కుమార్‌యాదవ్, ఎంపీటీసీ చేగూరి వెంకటేశ్‌యాదవ్, డైరక్టర్ మొగుళ్ల యాదిరెడ్డి, నాయకులు నల్లంగల్ల మధు, కైతపాక యాదయ్య, వెంకటేశ్, మహేశ్, కానిస్టేబుళ్లు భరత్, అజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

షాబాద్ నుంచి జడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల సమావేశానికి తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

షాబాద్, ఏప్రిల్ 1: పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్లలో జరిగిన బీఆర్ఎస్ అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశానికి మండలం నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని చెప్పారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క గ్యారంటీని కూడా సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, పార్టీ సీనియర్ నాయకులు జడల రాజేందర్ గౌడ్, శేరిగూడెం వెంకటయ్య, కొలన్ ప్రభాకర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, పార్టీ నాయకులు భూపాల్‌రెడ్డి, మల్లేశ్, దర్శన్, శ్రీనివాస్‌గౌడ్, నారాయణ రెడ్డి, మద్దూరి పాండు, రాంమ్మోహన్‌గుప్తా, నర్సింహులు, కారు చెన్నయ్య, మునీర్, దయాకర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, నూతన ఓటర్లు

కొత్తూరు, ఏప్రిల్ 1: 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలని కొత్తూరు మున్సిపల్ కమిషనర్ బాలాజీ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో సోమవారం ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కొత్తూరు మున్సిపాలిటీ నుంచి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నూతన ఓటర్లు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ .. మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనది అన్నారు. ఓటురుగా నమోదు చేసుకుంటే మనకు నచ్చిన నాయకున్ని ఎన్నుకోవచ్చునన్నారు. యువత ఓటురుగా నమోదు చేసుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శానిటేషన్, మెప్మా, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, నూతన ఓటర్లు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

విజేతలతో పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గుప్తా

మన్సూరాబాద్, ఏప్రిల్ 1: చదువుతో పాటు క్రీడల్లోను రాణిస్తూ దేశ కీర్తిప్రతిష్టలను పెంచేందుకు యువత నడుం బిగించాలని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. నాగోల్, బండ్లగూడ సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు ఆవరణలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్ (సౌత్ జోన్ హైదరాబాద్) లీగ్ పోటీలు సోమవారం ముగిశాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడుకు చెందిన 75 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. అండర్ 16, అండర్ 18తో పాటు సీనియర్ ఉమెన్స్‌కు చెందిన మహిళలు ఇందులో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలు విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ఉప్పల శ్రీనివాస్‌గుప్త బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలే కాకుండా ప్రతి రంగంలోనూ గెలుపోటములు సహజమేనని.. ఓటమిని స్ఫూర్తిగా తీసుకుని రాబోయే రోజుల్లో మరింతగా రాటుదేలి విజయాలను అందుకోవాలని సూచించారు. ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్ లీగ్ సౌత్‌జోన్ కోఆర్డినేటర్ డాక్టర్ మాక్స్‌వెల్ ట్రావెర్, రీజనల్ డైరెక్టర్ కృష్ణమూర్తి, కమిషనర్ జయ్‌కుమార్, ఓబులేశ్, నార్మన్ ఇసాక్, సుశీల్‌రావు, బీఆర్ రెడ్డి, గౌతమ్, అనిల్, నితీశ్, ఎస్‌కే పాషా, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలను విస్మరిస్తున్న ప్రభుత్వం

ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న జంగయ్య

షాద్‌నగర్‌రూరల్, ఏప్రిల్ 01: ఉపాధిహామి కూలీలను కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తుందని భారత్ కిసాన్ మజ్దూర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని చౌలపల్లి గ్రామ పంచాయతీలోని ఈరం చెరువు దగ్గర జరుగుతున్న ఉపాధిహామీ పనులను సోమవారం పరిశీలించి కూలీలతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. పని దినాలను పెంచాలని, వేసవి కాలంలో కూలీలకు అన్ని వసతులను కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ కూలీలకు న్యాయం చేయాలన్నారు.

అన్నపై హత్యాయత్నం కేసు

మొయినాబాద్, ఏప్రిల్ 01: డబ్బుల విషయంలో ఇద్దరు అన్నాదమ్ములు గొడవ పడి ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ క్రమంలో అన్న తమ్ముడిపై కత్తితో దాడి చేసి పరారయ్యాడు. ఈ సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లిలో ఆదివారం రాత్రి జరిగింది. ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కుమ్మరి రాఘవేందర్, కుమ్మరి రమేష్ ఇద్దరు అన్నాదమ్ములు. రమేశ్ తరచుగా రాఘవేందర్‌తో గొడవ పడేవాడు. ఆదివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో డబ్బుల విషయంలో ఇద్దరు గొడవ పడ్డారు. ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ క్రమంలో రమేశ్ కత్తితో రాఘవేందర్‌పై పొట్ట భాగంలో కత్తిపోట్లు పొడిచి గాయపరిచాడు. అనంతరం పరారయ్యాడు. తన భర్తను చంపడానికి రమేశ్ కత్తితో దాడి చేసి గాయపరిచాడని బాధితుడి భార్య జ్యోతి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో ప్రేమ్ కుమార్‌గుప్తా గెలుపు



విజయం సాధించిన ప్రేమ్ కుమార్‌గుప్తాతో ఆర్యవైశ్య సంఘం నాయకులు

బడంగ్‌పేట, ఏప్రిల్1: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు నిర్వహించారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆర్యవైశ్యుల ఓట్లు 2015 ఓట్లు ఉన్నాయి. ఆర్యవైశ్య సంఘం ఎన్నికలలో రెండు ప్యానల్‌గా పోటీ చేశారు. శ్రీనివాస్ గుప్త ఒక ప్యానల్, ప్రేమ్ కుమార్ గుప్తా మరో ప్యానలో పోటీ పడ్డారు. ఇద్దరు మల్టీకలర్ ఎన్నికల కరపత్రాలతో ప్రచారం చేశారు. ఈ నెల మార్చి31న ఎన్నికల తేదీని నిర్ణయించారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 వరకు మీర్‌పేట చౌరస్తాలో ఉన్న టీఆర్ఆర్ కళాశాలలో ఎన్నికలు నిర్వహించారు. ఆరు గంటలకు ఎన్నికల కౌంటింగ్ ప్రారంభించారు. ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కమిటీ వేశారు. 2015 ఓట్లకు గాను 1589ఓట్లు పోలయ్యాయి. ప్రేమ్ కుమార్ గుప్తాకు 885 ఓట్లు రాగా,శ్రీనివాస్ గుప్తాకు 691 ఓట్లు వచ్చాయి. 194 ఓట్లతో ప్రేమ్ కుమార్ గుప్తా గెలిచినట్లు ప్రకటించారు. దీంతో రెండు వర్గాల మధ్యన తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. ఇరు వర్గాలు దాడులు చేసుకున్నారు. విజయం సాధించిన మంచన ప్రేమ్ కుమార్ గుప్తా వర్గీయులు భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఎన్నికల అధికారులుగా కిరణ్ కుమార్ గుప్తా, బాలాపూర్ మండల ఆర్యవైశ్యం సంఘం అధ్యక్షులు నాళ్ల శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.